క్లుప్తంగా

అమ్మవార్లకు భక్తుల మొక్కులు



గోవిందరావుపేట: మండలంలోని చల్వాయి గ్రామ పంచాయతీ పరిధిలోని ఫ్రూట్ ఫాంలో సమ్మక్క సారలమ్మ తల్లులను రెండో రోజు శుక్రవారం భక్తులు దర్శించుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు భూక్య జంపన్న మొక్కుల చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పూజారి సమ్మయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనంత రాజు గౌడ్, లకావత్ నరసింహనాయక్, నాంపూర్ల చందర్, బొల్లం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలి

ములుగు: నిజామాబాద్ జిల్లా ఇందల్‌వాయి మండలం నల్లవెల్లి గ్రామంలోని సంచార జాతికి చెందిన కుటుంబంపై దాడి చేసిన వారిపై చర్య తీసుకోవాలని సంచార జాతుల జిల్లా అధ్యక్షుడు బాణాల రాజ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ తరహాలో సంచార జాతులకు అనువయింపుగా చట్టాన్ని తీసుకువస్తే న్యాయం జరుగుతుందని అన్నారు.

ఆర్థిక సాయం



వాజేడు: మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామానికి చెందిన సుగందపు భిక్షపతి అనారోగ్యం కొంత కాలంగా బాధ పడుతున్నాడు. దీంతో బాధితుడికి జగన్నాథపురం గ్రామానికి చెందిన మండపాటి రమేశ్ వైద్యం కోసం సాయంగా రూ.10000 పంపించాడు. ఈ మేరకు ఆ నగదును శుక్రవారం గంట సర్వేశ్వరరావు బాధితుడికి అందజేశారు.

గుడుంబా పట్టివేత

వాజేడు: మండల పరిధిలోని పేరూరు గ్రామంలో పోలీసులు శుక్రవారం 20 లీటర్ల గుడుంబాను పట్టుకున్నారు. పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. పేరూరులో పెట్రోలింగ్ చేస్తుండగా పక్కా సమాచారం మేరకు అదే గ్రామానికి పర్షిక నర్సింహరావు ఇంటి పరిసరాలలో 20 లీటర్ల గుడుంబాను గుర్తించి స్వాధీనం చేసుకోవడంతో పాటు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎస్సైతో పాటు హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ, సాంబమూర్తి, కానిస్టేబుల్ మారేష్, వెంకటేశ్వర్లు, ఆనంద్ ఉన్నారు.

పరామర్శ



ములుగు రూరల్: మండలంలోని జంగాలపల్లి గ్రామానికి చెందిన గోవిందం మనోహర్‌స్వామి నీటి పారుదల శాఖలో విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని టీపీసీసీ సభ్యుడు మల్లారెడ్డి రాంరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకుడు సూర్య పరామర్శించారు. గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ సమ్మిరెడ్డి, కుమార్‌గౌడ్, అశోక్, రవి, భిక్షపతి, సుమన్‌రెడ్డి, రాజ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

బండారుపల్లిలో..

మండలంలోని బండారుపల్లి గ్రామానికి చెందిన సీలివేరు లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఎమ్మార్పీఎస్ నాయకుడు జన్ను రవి పరామర్శించారు. నద్దునూరి రమేశ్, కుక్కల నాగరాజు, తదితరులు ఉన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి



వెంకటాపురం(కె): ఏటూరునాగారంలో ఈ నెల 10, 11న నిర్వహించే ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ భద్రాచలం మాజీ నాయకుడు గ్యానం వాసు, ఏటురునాగారం డివిజన్ కార్యదర్శి జాగటి రవితేజ కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించగా వారు హాజరై మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనం, ఫీజు రీఎంబర్స్ మెంట్, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న మెస్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా టేకుల శివశంకర్, కార్యదర్శిగా బంటు చరణ్, ఉపాధ్యక్షులుగా శరత్ కుమార్, యోగి, సహాయ కార్యదర్శులుగా వరుణ్ రత్నం, కమిటీ అభ్యులుగా చరణ్, నిఖిల్, జోస్‌లను ఎన్నుకున్నారు.

పేరుకే పెద్దాస్పత్రి

సివిల్ దవాఖానాపై చిన్నచూపు

- గైనకాలజిస్ట్ లేక ఐదు నెలలు..
- ఇబ్బందులు పడుతున్న గర్భిణులు
- పట్టించుకోని అధికారులు, పాలకులు



చిట్యాలలోని సివిల్ ఆస్పత్రి

చిట్యాల: మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం (సివిల్ ఆస్పత్రి)లో డాక్టర్లు లేకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. గైనకాలజిస్ట్ లేక ఐదు నెలలు అవుతున్న కనీసం పట్టించుకునే వారే లేరని పలువురు వాపోతున్నారు. ఏలాంటి ఆపద వచ్చిన జిల్లా కేంద్రానికి పోవాల్సిందేనా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు సివిల్ ఆస్పత్రి అంటే రాష్ట్ర స్థాయిలో పేరుగాంచింది, కానీ ఇప్పుడు అందుకు భిన్నంగా ఉందని అంటున్నారు. గతంలో రాష్ట్ర స్థాయిలో పెరుగాంచిన ఆస్పత్రి నేడు డాక్టర్లు లేక వెలవెలబోతుంది. సిబ్బంది ఫుల్‌గా ఉన్న వైద్యులు లేకపోవడంతో ఆస్పత్రి చిన్నబోయింది. ఆస్పత్రిలో 18 మంది డాక్టర్లు ఉండాల్సింది. కాని ఆరుగురు డాక్టర్లతో కాలం వెల్లదిస్తున్నారు. ప్రభుత్వం గతంలో 30 పడకల ఆస్పత్రిని 50 పడకలుగా అప్‌గ్రెడ్ చేసింది. కానీ ఇందుకు సంబంధించిన వైద్యులను కేటాయించలేదు. ఇటీవల ఇక్కడ పని చేసిన గైనకాలజిస్ట్ వైద్యులు బదీలపై వెళ్లడం వల్ల సివిల్ ఆస్పత్రికి ఒక వైద్యురాలు సైతం లేకపోవడంతో గర్భిణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేరుకే పెద్ద ఆస్పత్రి.. కానీ పట్టింపులో మాత్రం అధికారుల పనితీరు అధ్వానంగా ఉందని స్థానికులు వాపోతున్నారు. ఐదు నెలల నుంచి ఆస్పత్రిలో ప్రసవాల ప్రస్తవానే లేకపోవడం గమనార్హం. ఇప్పటికైనా కలెక్టర్, పాలకులు స్పందించి మండల కేంద్రంలోని సివిల్ ఆస్పత్రిలో వైద్యులను నియమించి నిరుపేదలకు వైద్య సేవలు అందించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై సివిల్ ఆస్పత్రి ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీకాంత్‌ను వివరణ కోరగా ఐదు నెలలుగా ఆస్పత్రిలో గైనాకాలాజిస్ట్ లేకపోవడంతో వైద్య సేవలు నిలిచిపోయాయని తెలిపారు. ఈ విషయం జిల్లా ఉన్నతాధికారులకు తెలుపడం జరిగిందన్నారు.

డాక్టర్లను నియమించాలి



మండల కేంద్రంలోని సివిల్ ఆస్పత్రిలో కొంత కాలం నుంచి సరిపడ డాక్టర్లు లేక రోగులు ఇబ్బంది పడుతున్నారు. అలాగే ఆస్పత్రిలో డెలివరీ కేసులు చేయడం లేదు. గర్భిణులు పట్టణాలకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాల్సిన పరిస్థితి. కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే స్పందించి ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకం కలిగించేలా వైద్యులను నియమించాలి.

– అల్లం రవీందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు

కాంగ్రెస్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి

- ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేశ్



మాట్లాడుతున్న దండు రమేశ్

మల్హర్: మంథని నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమతుందని ఆ పార్టీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేశ్ అన్నారు. శుక్రవారం మండలంలోని తాడిచర్ల సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దండు రమేశ్ మాట్లాడారు. ఈ ప్రాంత ప్రజల సౌకర్యార్థం పెద్దతూండ్ల కిషన్ రావు అటవీ ప్రాంతంలో రోడ్డు నిర్మాణం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతోనే సాధ్యమవుతుందని, ఇది కాంగ్రెస్ పార్టీ బాధ్యత అని చెప్పారు. పదేళ్ల బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి మీరు, మీ నాయకుడు పుట్ట మధు ఏం చేశారని ప్రశ్నించారు. 10 సంవత్సరం కాలంలో కిషన్‌రావుపల్లి అటవీ ప్రాంత రోడ్డు నిర్మాణానికి ఫారెస్ట్‌కు రూ.5 కోట్లు చెల్లించి, పనులు ఎందుకు ప్రారంభించ లేదని ప్రజలకు చెప్పాలని బీఆర్ఎస్ నాయకులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, వైస్ చైర్మన్ ప్రకాశ్‌రావు, యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మండల రాహుల్, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు గడ్డం క్రాంతి, గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ తిరుపతి, నాయకులు కుంట సది, వెంకటస్వామి, రాజు, సమ్మయ్య, మహేష్, సతీష్, శ్రీనివాస్, ఆంజనేయులు, రాజసమయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి



మాట్లాడుతున్న రాజేశ్వరరావు

భూపాలపల్లి రూరల్: మండలంలోని గొల్లబుద్దారం గ్రామానికి చెందిన డాక్టర్ సుంకర రాజేశ్వరరావు అతడి భార్య సుంకర స్వర్ణలత జ్ఞాపకార్థం శుక్రవారం అదే గ్రామంలోని పాఠశాలలో రూ.1.50లక్షల విలువగా కంప్యూటర్లు, సీసీ కెమెరాలను బహూకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాజేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదువుకోని ఉన్నత స్థానకుల చేరుకోవాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, ఉపాధ్యయులు, గ్రామస్తులు తిరుపతిరెడ్డి, గోగులక్ష్మి, నారాయణ, పక్కల మల్లయ్య, బొడ్డు సమ్మయ్య, కాసర్ల దేవేందర్ రెడ్డి, లక్ష్మణ్, వంగపల్లి శంకర్, రామిడి సునీత, నూనవత్ రాజన్న పాల్గొన్నారు.

మండల కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులు

టేకుమట్ల: చేనేత కార్మిక మండల కమిటీని చేనేత సహకార సంఘం చైర్మన్ మాచర్ల మహేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అఖిల భారత పద్మశాలీ సంఘం రాష్ట్ర నాయకులు గోనె భాస్కర్ తెలిపారు. ఈ మేకు కమిటీ వివరాలను వెల్లడించారు. అధ్యక్షుడిగా పెంట రంజిత్, ప్రధాన కార్యదర్శిగా అన్వర్, ఉపాధ్యక్షులుగా మడిపోజు సదానందం, కార్యదర్శిగా పెంట వేణు, ముఖ్య సలహాదారులుగా మాదారపు సరిత, ఎలవేని రేణుక, కార్యవర్గ సభ్యులుగా ఎనగంటి రాజేందర్, మాచర్ల శ్రీనివాస్, శంకర్, మదార్‌భాషా, మాటేటి పోషాలు, మాచర్ల రమేష్, ఎలవేని సమ్మయ్య, లకుం ఓదెలు, అయేషాభేగం, నిమ్మల ప్రమీల, మాచర్ల మాదవి, దూడం భిక్షనతి, సభా అధ్యక్షులు ఎలవేని సంపత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత ఐఖ్య వేదిక రాష్ట్ర రాష్ట్ర ఉపాధ్యక్షులు భీమనాధుని సత్యనారాయణ, వంగ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరంలో చోరీ

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో ఇద్దరి ఇళ్లలో గుర్తు తెలియని దొంగలు చోరీకి పాలప్డారు. వివరాలు ఇలా ఉన్నాయి.. గురువారం రాత్రి దొంగలు కాళేశ్వరం గ్రామానికి చెందిన ముంగి రాజేశ్, అడవ సమ్మయ్య ఇళ్లలో తాళం పగుల గొట్టి చోరీ చేశారు. శుక్రవారం తెల్లవారుజామున వారు ఇంటికి వచ్చి చూసేవరకు తాళం పగులగొట్టి ఉంది. దీంతో రాజేశ్ ఇంట్లో రూ.10వేల నగదు చోరీకి గురైందని సమ్మయ్య ఇంట్లో ఏమీ పోలేదని స్థానికులు పేర్కొన్నారు. పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. గతంలో కూడా కాళేశ్వరంలో జరిగిన చోరీలకు ఇప్పటి వరకు ఎలాంటి పురోగతి లేదనే చర్చ జరుగుతుంది. ప్రస్తుతం రెండు ఇళ్లలో జరుగడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈవిషయంపై ఎస్సై తమాషారెడ్డిని సంప్రదించగా ఫిర్యాదు రాలేదని, త్వరలో చోరీకి పాల్పడిన వారికి పట్టుకుంటామని ఎస్సై తెలిపారు.

కుష్ఠు వ్యాధిపై అవగాహన



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

భూపాలపల్లి అర్బన్: వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో కుష్ఠు వ్యాధిపై శుక్రవారం జిల్లా కేంద్రంలోని జంగేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు నిహారిక మాట్లాడుతూ.. చర్మంపై స్పర్శ కోల్పోయి మచ్చలు ఏర్పడినట్లయితే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ సదానందం, హెల్త్ అసిస్టెంట్ శ్యామ్‌ప్రసాద్ పాల్గొన్నారు.

బ్యాంకు సేవలు అందేలా చూడాలి

- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతనిధి జాడిరామరాజు నేత



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కన్నాయిగూడెం: మండల కేంద్రంలో పంజాబ్ నేషనల్ బ్యాంకును ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందేలా చూడాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతనిధి జాడిరామరాజు నేత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో మండల బీజేపీ అధ్యక్షురాలు దుర్గం సమ్మక్క ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ మహేందర్‌జీకి బ్యాంకు ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన జాడి రామరాజు నేత మాట్లాడుతూ.. మండలం ఏర్పాటు కాకముందు మండల కేంద్రంలో పంజాబ్ నేషనల్ బ్యాంకు ఉండేదన్నారు. రక్షణ సమస్యల కారణాలతో బ్యాంక్‌ను ఏటూరునాగారం తరలించినట్లు తెలిపారు. ఏటూరునాగారంలో ఉన్న బ్యాంక్‌కు వెళ్లాలంటే 40 కిమీ వెళ్లాల్సి వస్తుందని దానితో పనితో పాటు సమయం, ఖర్చులు కూడా పెరుగుతున్నాయన్నారు. వెంటనే మండలంలో బ్యాంక్ ఏర్పాటు చేయాలని కోరారు. కుమ్మరి సత్యం జనగం ఆనంద్, పానుగంటి సంగీత, తదితరులు పాల్గొన్నారు.

రమాబాయి అంబేడ్కర్ జయంతి



పూలమాల వేస్తున్న పుల్లయ్య

చిట్యాల: సామాజిక సమానత్వం కోసం పోరాడిన యోధురాలు రమాబాయి అంబేడ్కర్ జయంతిని మండల కేంద్రంలో అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యుగేందర్, సురేష్, నరేష్, రాజేందర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణకు సహకరించాలి



ఎస్ఎస్ తాడ్వాయి: మాట్లాడుతున్న వైద్యాధికారి ఆడెపు చిరంజీవి



వాజేడులో..

- మండల వైద్యాధికారి మహేందర్

వాజేడు: నులిపురుగుల నివారణకు అందరు సహకరించాలని మండల వైద్యాధికారి కొమరం మహేందర్ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వాజేడు, పేరూరు వైద్య సిబ్బందితో పాటు మండల స్థాయి అధికారులతో శుక్రవారం టాస్క్ ఫోర్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 10, 17న 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ విజయ, ఆర్ఐ కుమారస్వామి, వేణుగోపాల్‌కృష్ణ, కోటిరెడ్డి, వెంకటరమణ, నాగేంద్ర కుమారి, సత్య నాగవేణి, లలిత కుమారి, చాయాదేవి, రాజేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్ఎస్ తాడ్వాయి: 1నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రలు వేయాలని తాడ్వాయి పీహెచ్‌సీ వైద్యాధికారి ఆడెపు చిరంజీవి అన్నారు. ఫిబ్రవరి 10న జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకోని శుక్రవారం తాడ్వాయి ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సుమనవాణితో కలిసి పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈనెల 10న పాఠశాలలో, అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుకుంటున్న పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు వేయించాలన్నారు. అప్పుడు వేయించుకొని పిల్లలకు ఈనెల 17న మాఫ్‌ఆఫ్ డే ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి మాత్రలు వేయనున్నట్లు తెలిపారు. నులిపురుగుల మాత్రలతో పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని, నులి పురుగుల నిర్మూలన ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



అవగాహన కల్పిస్తున్న మహేందర్

ములుగు: బాల్య వివాహాలు, విద్యాహక్కు చట్టం, బాలకార్మిక చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని చీఫ్ లీగల్ ఏయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని సాధన హైస్కూల్‌లో నిర్వహించిన అవగాహన సదస్సుకు మహేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు సమాజంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బానోత్ స్వామిదాస్, రాచర్ల రాజ్‌కుమార్, శంకరయ్య, ప్రణీత్, వెంకట్రాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



భిక్షపతిని సన్మానిస్తున్న నాయకులు

టేకుమట్ల: మండలంలోని రాఘవరెడ్డిపేట గ్రామానికి చెందిన గోద భిక్షపతి ఇటీవల తెలంగాణ బార్ కౌన్సిల్‌లో సభ్యత్వం పొందిన సందర్భంగా శుక్రవారం ఆయనను బీఎస్పీ, ఎమ్మార్పీఎస్, ఏవైఎస్, సీపీఐ ఎంఎల్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పొన్నం భిక్షపతిగౌడ్, ఏవైఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పుల్ల మల్లయ్య, సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారెపెల్లి మల్లేశ్, నాయకులు శాస్త్రాల తిరుపతి, రాజయ్య, గుర్రపు రాజేందర్, మారెపెల్లి కొమురయ్య, ఆరకొండ రాజయ్య, రేనుకుంట్ల రాము, పర్లపెల్లి కుమార్, సుతారి సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు అమర్చితే చర్యలు



పోస్టర్ అతికించిన కానిస్టేబుళ్లు

ములుగు: పంటచేనులా చుట్టూ విద్యుత్ తీగలు అమర్చితే శాఖా పరమైన చర్యలు ఉంటాయని పోలీస్ మహిళా కానిస్టేబుళ్లు సుమలత, పల్లవి హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని అబ్బాపురం, జాకారం, ములుగు గ్రామ పంచాయతీల పరిధిలో విద్యుత్‌లతో జరిగే నష్టాన్ని వివరిచేలా ఏర్పాటు చేసిన వాల్ పోస్టర్లను గ్రామ పంచాయతీ కార్యాలయం, ప్రధాన కూడళ్లు, జన సంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో అంతికించారు. ఎక్కడైనా పంటచేనుల వద్ద విద్యుత్ తీగలను అమర్చినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. సమాచారం ఇచ్చిన వారికి రూ.5000 ఇవ్వడంతో పాటు వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. జాకారం కారోబార్ రఘు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మించాలని వినతి



మంత్రి సీతక్కకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఏటూరునాగారం: కన్నాయిగూడెం మండలంలోని ముప్పనపల్లిలో ఉర్స్‌షరీఫ్ ఉత్సవాలను నిర్వహించబోతున్నామని, ఉర్సు వరకు సీసీ రోడ్డు నిర్మించాలని నాయకులు శుక్రవారం మండల కేంద్రంలో మంత్రి సీతక్కకు వినతిపత్రాన్ని సమర్పించారు. అలాగే ఈనెల 15 నుంచి 17 వరకు నిర్వహించే ఉర్స్ షరీఫ్ ఉత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రికను అందజేసినట్లు కన్నాయిగూడెం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అప్సర్‌పాషా తెలిపారు. ఉత్సవాల కోసం ప్రత్యేకంగా తాగునీటి వసతి, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాజీరొద్దీన్, మునీర్, షాయక్, గౌస్, ఖాజా, అజహర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ తవ్వకాలను ఆపాలి

వాజేడు: గ్రావెల్ అక్రమ తవ్వకాలను వెంటనే ఆపాలని కోరుతూ మండ అఖిల పక్షం ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీరాముల శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని వాజేడు రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 2/6, 34/2, 2/5, 1/4, 14/3 లలో గ్రావెల్ తవ్వకాలు చేపట్టవచ్చని రెవెన్యూ, మైనింగ్ అధికారులు అనుమతులను ఇచ్చారన్నారు. అలా అనుమతించిన సర్వే నంబర్ల పరిధిని దాటి గ్రావెల్ తవ్వకాలను చేపడుతున్నట్లు తెలిపారు. గ్రావెల్‌ను వాజేడు మండలం నుంచి ఏటూరునాగారం మండలానికి తరలిస్తున్నట్లు ఆరోపించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి విక్రాంత్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెనుమళ్ల రామ కృష్ణారెడ్డి, రఘుపతిరావు, దామోదర్, దేవయ్య ఉన్నారు.

విద్యాసంస్థల్లోని సమస్యలు పరిష్కరించాలి

ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి రాంబాబు



సమావేశంలో మాట్లాడుతున్న రాంబాబు

ఏటూరునాగారం: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పలు పాఠశాలలను పరిశీలించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. పర్యటనలో భాగంగా వాజేడు, వెంకటాపురం, ఏటూరునాగారం మండలాల్లోని వివిధ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, కళాశాలలు, గురుకులాలు, స్పోర్ట్స్ కళాశాల, ఐటీఐ కళాశాలలు, జిల్లా పరిషత్ పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, సమస్యల గురించి ఆరా తీశామన్నారు. స్థానికంగా ఉన్న పాఠశాలలు, కళాశాలల్లో అనేక సమస్యలు ఉన్నా.. ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సమ్మక్క సారలమ్మ గిరిజన విశ్వవిద్యాలయం ఏబీవీపీ పోరాట ఫలితమేనన్నారు. తాడ్వాయి మండల కేంద్రంలో బాలురకు, బాలికలకు ప్రత్యేక పోస్టుమెట్రిక్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు.

విద్యార్థికి అభినందన



అభిలాష్‌ను అభినందిస్తున్న గ్రామస్తులు

చిట్యాల: మండలంలోని జూకల్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువున్న కొటం అభిలాష్ ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్ పొందిన సందర్భంగా గ్రామస్తులు, ఉపాధ్యాయులు శుక్రవారం ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. గ్రామస్తులు జంబుల తిరుపతి, సుదర్శన్‌రెడ్డి, కుమారస్వామి, ప్రధానోపాధ్యాయులు గిరగాని కృష్ణ, ఉపాధ్యాయులు రాధిక రాణి, రంజిత్‌కుమార్, రఫీ, చారి, రవీందర్, స్వరూప, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.